# ప్రజాపక్షం

# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 14 ఏప్రిల్, 2024 | పేజీలు : 06


## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతాయని, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని అన్నారు. అగ్ని ప్రమదం జరిగిన వెంటనే 8712699304, 8712699305 మొబైల్ నెంబర్‌లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్ల అగ్నిమాపక శాఖ అధికారి భగవాన్ రెడ్డి, సహాయ అధికారి జయపాల్ రెడ్డి, హన్మకొండ, వరంగల్ జిల్లాల అగ్నిమాపక కేంద్రాల స్టేషన్ ఫైర్ ఆఫీసర్‌లు రవిందర్, నాగరాజు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో నయీమ్ దందా

### చెరువులను మింగేస్తున్న కబ్జాదారులు

### మాయమవుతున్న చెరువులు కుంటలు

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రలోని కులవారి గణపురం సర్వేనెంబర్ 220లో.105. ప్రభుత్వ స్థలం. సర్వేనెంబర్ 221 లో 120. ప్రభుత్వ స్థలం.సర్వే నెంబర్ 222లో 10 ప్రభుత్వ స్థలం ఉంది. 209 ప్రభుత్వ స్థలం. సర్వేనెంబర్ 210 లో ప్రభుత్వ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా షెడ్యూల్ ఏరియాలో ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలకు విరుద్ధంగా కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఇతర ప్రాంతాల నుండి వలసవాదులు అక్రమంగా నివాసాలు అక్రమంగా సాగు నిరంతరం కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు, స్థానిక రెవెన్యూ అధికారులకు పెద్ద మొత్తంలో మూడు పూలు చెల్లించి ఏదేచ్చగా చెరువులు కుంటలను మింగేసి బౌలా అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు ఈ ప్రాంతంలో చెరువులను కుంటలను కాపాడడం కోసం ట్రేంచ్ కొట్టించి ప్రభుత్వ స్థలం ఎవరు ఆక్రమించినా చర్యలు తీసుకుంటామని బోర్డులు పాతారు. ఇప్పుడు ఆ బోర్డులు మాయం అయిపోయాయి. రెవెన్యూ అధికారులు జెసిబి తో తీసిన కాల్వ పూడ్చివేసి నిర్మాణాలు చేపట్టారు. ఆకుల వారి ఘనపురం సర్వే నెంబర్ 55 లో 5 09 సర్వేనెంబర్ 66 లో 08



సర్వేనెంబర్ 203 లో 271.28 సర్వే నెంబర్ 209.125 ఎకరాల 26 గుంటలు, సర్వే నెంబర్ 210 23 ఎకరాల 35 గుంటలు. సర్వే నెంబర్ 211లో మూడెకరాల 8 గుంటలు, సర్వేనెంబర్ 213లో 8 ఎకరాల 38 గుంటలు, సర్వేనెంబర్ 222 లో 01 ఎకరం 5 గుంటలు, సర్వేనెంబర్ 247 లో 78 ఎకరాల 28 గుంటలు, ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతంలో ప్రభుత్వ భూములు కలవు, కాగితాలకే పరిమితమైన ప్రభుత్వ భూములు.. కబ్జా కూరల్లో నుండి ప్రభుత్వ భూములకు విముక్తి కలిగేది ఎప్పుడు.. ఇనాం భూములు.. అసైన్డ్ భూములు కొంతమంది విక్రయించిన వారికి కూడా నిబంధనలకు విరుద్ధంగా ఎకరాలకు ఎకరాలు ఏజెన్సీ ప్రాంతంలో అగ్రవర్ణాలకు పెద్ద ఎత్తున లక్షల్లో ముడుపులు తీసుకొని అసైన్డ్ ఇనాం భూములు పట్టా చేసిన రెవెన్యూ మహానుభావులు, తెలంగాణ రాష్ట్ర



సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు ఏటూర్ నాగారం కి ఎక్కల గ్రామం సర్వేనెంబర్ 146/1 14 ఎకరాల భూమి హద్దులు ఏర్పాటు చేసిన భూమి ఏడ పోయింది. మైన్స్ మినరల్స్ ఇసుక మెటల్ వేసిన భూమికి ప్రభుత్వ అసైన్డ్ భూమికి ఇసుక అనుమతులు ఇవ్వడం విడ్డూరంగా ఉంది. 1930 డిసెంబర్ 15వ తేదీకి పూర్వం నుంచి ఏజెన్సీ అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజన నేతరలు మూడు తరాలుగా ఉంటే హక్కులు కల్పించాలని చట్టం చెబుతుంది ఇక్కడ ఏజెన్సీ ప్రాంతాల్లో ఎంతమందికి ఎన్ని ఎకరాలు ఇంటి స్థలాలకు సాగుభూమికి పట్టాలి ఇవ్వడం జరిగింది. ఇతర ప్రాంతాల నుంచి వలసవదులు ఏటుర్ నాగారానికి వలస వచ్చి ఇతర ఇతర సంఘాల ముసుగులో స్వచ్ఛంద సేవా ముసుగులో ఈ ప్రాంతంలోకి చొరబడి ఈ ప్రాంత వనరులు సంపద తమవేనంటూ నకిలీ పత్రాలు సృష్టించి భూ దందాలు కబ్జాలకు పాల్పడుతూ నయీమ్ దందాలు చేస్తున్న వారికి చోట నోట నాయకులు అండదండలు ఉండడంతో ఏజెన్సీలో కబ్జాదారుల అగడాలు రోజురోజుకు మితిమీరి పోతున్నాయి. కొంతమంది ఏకంగా పాత్రికేయ ముసుగు ధరించి ఐడి కార్డులు ధరించి బెదిరింపులకు పాల్పడుతూ భూ కబ్జాలకు పాల్పడుతూ జర్నలిజానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వాపోతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవ పోరాటాలపై కొనసాగిస్తున్న హత్యాకాండను వ్యతిరేకించండి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి/వెంకటాపురం(నూగూరు) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవ పోరాటాలపై కొనసాగిస్తున్న హత్యకాండను, నరహంతక దాడులను వ్యతిరేకించాలని, ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో పిట్టపడా వద్ద గ్రేహౌండ్స్ పోలీసులు చేసిన ఏకపక్ష దాడిని ఖండించాలని, ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పే ఉద్యమాలను చేపట్టాలని భారత కమ్యూనిస్టు మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బీజాపూర్ బార్డర్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రేహౌండ్స్ బలగాలు 2024 ఏప్రిల్ 24 తేదీన మా పిఎల్జీఏ బలగాలపై దాడి చేశాయని, ఎస్ఐబి పోలీసులు తెలంగాణకు కూలీకి వెళ్తున్న సాధారణ ప్రజలను అక్రమంగా అరెస్టు చేసి మావోయిస్టుల సమాచారం చెప్పాలని లేకుంటే ఎన్‌కౌంటర్ చేస్తామని, కేసులు పెడతామని, జైల్లో పెడతామని బెదిరింపులకు గురి చేసి, వేధించి ఇన్‌ఫార్మర్లుగా మార్చుకున్నారన్నారు. ఈ దాడిలో ముగ్గురు ప్రజా వీరులు భూపాలపల్లి కాటారం మండలం అంకుశాపురంకు చెందిన అన్నె సంతోష్ (శ్రీధర్, సాగర్), చత్తీస్‌గడ్ రాష్ట్రం, బీజాపూర్ బైరాన్‌గడ్ బ్లాక్ లోని ఏటపాడు గ్రామస్తులు కామ్రేడ్ అప్కామునీరామ్(ప్లటూన్ పార్టీ కమిటీ సభ్యుడు), బీజాపూర్ జిల్లా గంగులూర్ ఏరియాలోని పుంబాడ గ్రామానికి చెందిన పూనెం లక్ష్మ ణ్‌లు ఉన్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ వ్యాప్త విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో విప్లవ ప్రతిఘాతుక కాగార్ ఆపరేషన్‌ను తీవ్రతరం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కూడా గడువకుండానే విప్లవకారులపై దాడులకు తెగబడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా కెసిఆర్ నిరంకుశ పాలన పోవాలంటే నక్సలైట్లు రావాలని పిలుపునిచ్చిన రేవంత్‌రెడ్డికి, నరేంద్రమోడీని, ఆదానిని కలిసిన తర్వాత అదే నక్సలైట్లు తీవ్రవాదులుగా కనబడుతున్నారు. ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా విప్లవకారులపై, ప్రజాస్వామిక వాదులపై కొనసాగిస్తున్న దాడులను ఖండించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తలపెడుతున్న కగార్ దాడిని నిరసిస్తూ 15వ తేదీన ఇచ్చిన సిఆర్‌బి బందు పిలుపును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పోలీస్‌స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా ఆకస్మీకంగా శనివారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## సంఘవిద్రోహశక్తులపై నిఘా ఉంచాలి

### ఎన్నికల్లో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి

### జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే

### టేకుమట్ల పోలీస్ స్టేషన్ న తనిఖీ చేసిన ఎస్పీ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లో రికార్డ్స్ ,కేసుల పురోగతి పరిశీలించారు. సిబ్బందితో మాట్లా డుతూ రాబోయే ఎన్నికల్లో నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని, సంఘ విద్రోహ శక్తుల పైన నిఘా ఉంచాలని, తరుచుగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని సూచించారు. తదుపరి సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అక్రమ ఇసుక రవాణా మీద కఠిన చర్యలు తీసుకుంటా



మని,ఎవరైనా పోలీస్ వారి ఆదేశాలు ధిక్కరిస్తే కేసులు నమోదు చేసి జైల్ కి పంపిస్తామని,తీరు మార్చుకోకుంటే పిడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. మానేరు వాగులో నూ అక్రమ ఇసుక రవాణా చేసే అవకాశం వున్న స్థలాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సై ప్రసాద్ కు సూచనలు చేశారు. ఎస్పీ వెంట భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేశ్ వున్నారు.

## కోటగుళ్ళను సందర్శించిన జర్మన్ దేశస్థుడు



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను శనివారం జర్మన్ దేశస్థుడు తుబి యాస్ సందర్శించారు. కొచ్చి నుండి ద్విచక్ర వాహనంపై వివిధ పుణ్యక్షేత్రాలు సందర్శిస్తూ కోటగుళ్ళకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటగుళ్ల శిల్ప సంపద అద్భుతంగా ఉందని ఫోటోలు వీడియోలను చిత్రీకరించుకున్నారు. మరోసారి తమ బృందంతో కోటగుళ్ళకు వస్తామని తుబి యాస్ తెలిపారు.

## నీటిని పొదుపుగా వాడుకోవాలి



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీల్లో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా ప్రతి గ్రామంలో చేతిపంపులు మరియు బోరు మోటార్లను పైపు లైన్లు గేట్ వాల్ రిపేర్ చేయడం జరిగిందని గణపురం ఎంపీడీవో ఎల్ భాస్కర్ తెలిపారు. అత్యవసరం అయితే ట్యాంకర్ల ద్వారా ప్రతి వార్డుకు నీటి అందజేయడానికి తగిన ఏర్పాటు చేశామని అన్నారు. అన్ని గ్రామం లలో ఇంకా అత్యవసరం అనుకుంటే కమ్యూనిటీ బోర్ వెల్స్ మరియు రైతుల వ్యవసాయ భూముల వద్ద గల బోర్వెల్స్ ను అద్దెకి తీసుకొని నీటిని అందజేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా మండలంలోని ఎవరు నీటిఎద్దడి పై ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని నీటికి పొదుపుగా వాడుకోవాలని ఎంపీడీవో ప్రజలను కోరారు. అంతేకాకుండా ఘనపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో బోరు పైపులైను మరమ్మత్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి విజేందర్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను నేడు (ఆదివారం) ఘనంగా నిర్వహించాలని దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు, కోకన్వీనర్, దళిత రత్న కళ్లెపల్లి ప్రణయ్‌దీప్, గుంటి వీరప్రకాశ్‌లు కోరారు. నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపర్చి, రంగులు వేసి, తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతూ మున్సిపాలిటి అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో మాల మహనాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటి సభ్యులు గంజి లక్ష్మీ నారాయణ, వరంగల్ జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షులు దార గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# పైప్‌లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** పైపులైన్ ఏర్పాటు పనులను త్వరగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనసాగుతున్న పైప్‌లైన్ ఏర్పాటు పనులను శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని 30, 31వ డివిజన్ పరిధిలోని బాలసముద్రం శాయంపేటతో పాటు 53, 54 డివిజన్‌ల పరిధిలోని కరీంనగర్ మెయిన్‌రోడ్డు, గోపాల్‌పూర్ జంక్షన్ పాతర్ల వీధి, కాజీపేట ప్రాంతంలోని మడికొండ మెయిన్‌రోడ్డు, సోమిడి ఏరియాల్లో కొనసాగుతున్న పైపులైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ శాయంపేట ప్రాంతంలో మూడు రోజుల్లోగా పైప్‌లైన్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఇంటర్ కనెక్షన్ పనులలో వేగం పెంచాలని, నీటి సరఫరాకు సంబంధించిన సమస్యల పరిష్కారం ఏర్పడితే అధికారులు సిబ్బంది తక్షణమే స్పందించి ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈలు సంతోష్‌బాబు, శివానంద్, అజ్మీర శ్రీకాంత్, ఏఈలు హరికుమార్ విజయలక్ష్మి, మేనక వెంకటేశ్వర్లు, రామన్న, వర్క్ ఇన్స్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఎంజిఎం హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు




**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ లోని ఎంజీఎం హైస్కూల్ యందు అత్యంత వైభవంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా 2023 2024 విద్యాసంవత్సరానికి గాను ప్రీ ప్రైమరీ యూకేజీ క్లాస్ విద్యార్థులు ,ప్రైమరీ ఫస్ట్ క్లాస్ లో అదేవిధంగా ప్రైమరీ 5వ తరగతి విద్యార్థులు హై స్కూల్ 6వ క్లాస్ లో ప్రవేశిస్తున్న తరుణంలో ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి హాజరై విద్యార్థులకు జ్ఞాపికలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి నేటి బాలలే రేపటి భావి భారత నిర్మాతలని, క్రమశిక్షణ, పట్టుదల,వినయం, విధేయతతో చదువున భ్యసించాలని ఎంజీఎం హైస్కూల్ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరప్రదాయనిగా ఉంటూ ఎంతోమంది మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తుందని స్కూల్ యాజమాన్యాన్ని కొనియాడారు. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి జీవితంలో ఉన్నత ఆశయాలు, లక్ష్యాలు సాధించే విధంగా ఉత్తమ టీచర్లచే గుణాత్మక విద్యను అందిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి శతతా సహాయ సహకారాలు అందిస్తున్న ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యాభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా హై స్కూల్ విద్యార్థులకు ఐఐటీ టాపర్స్ అకాడమీ మరియు విశ్వం ఎడ్యుటెక్ అబాకస్ సంస్థ వారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రం అందజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు తిరుపతి, రమాదేవి, శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, అనిల్, రజని, కావ్య, ఝాన్సీ, కాళేశ్వరి, స్వర్ణలత మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** బైక్‌ల సైలెన్సర్ల మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవని ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు కంపనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసినా వాహనదారుడితోపాటు మార్పు చేసిన మెకానిక్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయన్నారు. సీపీ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు శనివారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్ధం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటుచేసి 25కు పైగా ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటి నుంచి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించడంతో పాటు వాహనదారులకు భారీ మొత్తంలో జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతోపాటు ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికంగా శబ్దం చేసే ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టారు. సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు షుకూర్‌పాషా, శ్రీధర్, నాగబాబు, ట్రాఫిక్ ఎస్సైలు యుగంధర్, ఉమాకాంత్, సూర్యనారాయణ, ఆర్ఎస్సైలు పూర్ణచందర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, భానుప్రకాష్, నాగరాజు, రమేశ్, మనోజ్, వేణు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు




**ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్ :** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ పాద రావు 25 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు స్పీకర్ గా ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. మంథని నియోజకవర్గం వర్గం లో ఎస్సీ, ఎస్టీ నిరు పేద కుటుంబాల భూములకు పట్టాలి ఇప్పించిన ఘనత శ్రీఫదరావుదని కొనియాడారు. ఆయన సేవలు చిర స్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు. సల్లూరి మధు, ఐఎన్‌టియుసి ఉభయ రాష్ట్రాల కార్యదర్శి పసునూ టీ.రాజేందర్, కౌన్సిలర్ లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, పిల్లలమర్రి శారద నారాయుణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జోగ ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చల్లూరి సమ్మయ్య, బేతెళ్ళి మధుకర్ రెడ్డి, వేముల మల్లేష్ గౌడ్, పైడిపల్లి రమేష్, రమణచారి, గోమాస భమయ్య, బౌత్ రాజేష్, వెంకీ యాదవ్, నాగపురి సమ్మయ్యా, పులి వేణు, గుడేపు చందర్, కప్పల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ధ్వజస్తంభ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/జఫర్గడ్ :** జఫర్గడ్ మండల కేంద్రంలోని ఉమా నీలకంఠ శివాలయంలో ధ్వజస్తంభ పునర్నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు దేవాలయాల కమిటీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ, మండల కేంద్రంలోని ఎంతో పురాతన శివాలయంలో భక్తుల కోరిన కోర్కెలు తీర్చే ఈ దేవాలయంలో ధ్వజస్తంభం శిథిలావస్థ కు చేరుకోవడంతో గ్రామస్తులు భక్తుల సహకారంతో ఏప్రిల్ 22 మొదలు 24 వరకు ధ్వజస్తంభను స్థాపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జవహర్తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు అన్నేబోయిన బిక్షపతి, ఉపాధ్యక్షులు తాటికాయల యాకయ్య, కోశాధికారి బజ్జూరి యుగేందర్,ప్రధాన కార్యదర్శి కన్న సోమశేఖర్, సోషల్ మీడియా ఇంచార్జ్ బైరి రవి, సభ్యులు పట్టపురి విజయ్ గౌడ్, తాటికాయల రాజేందర్, పట్టపురి కృష్ణ, కుల్ల రాజు, నంచర్ల యాదగిరి, మొగిలిపాక నరసింగం, సోమన్న, ఎల్ల గౌడ్, రమేష్ పాల్గొన్నారు.

## మాజీ ఎంఎల్ఏ రమణారెడ్డిని కలిసిన ఎంపీ అభ్యర్థి



వరంగల్ ఎంపీ అభ్యర్థి డా॥ మారపెల్లి సుధీర్ కుమార్

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, హన్మకొండ జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్ డా.మారపెల్లి సుధీర్ కుమార్ శనివారం వరంగల్ జెడ్పి క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జడ్పీ చైర్పర్సన్,భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతిని సుధీర్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాని అందజేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తన గెలుపు కొరకు పని చేయాలని కోరారు.

## ఉపాధి హామీ కూలీలకు 100 రోజులు పని దినాలు కల్పించాలి



**ప్రజాపక్షం/గణపురం :** ఉపాధి హామీ కూలీలు 100 రోజులు పనులు చేయాలని గణపురం ఎంపీడీవో ఎల్ భాస్కర్ అన్నారు. శనివారం గణపురం మండల కేంద్రంలోని ఘనప సముద్రం చెరువులో జరుగుతున్న పూటిక తీత పనులను ఇంచార్జ్ ఏపీవో రాజు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రావణ్ కలిసి పరిశీలించారు. కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ అధికారులు డబ్బులు ఇవ్వడంలేదని ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లగా 15 రోజుల్లో క్లియర్ అవుతాయని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు 100 రోజులు పని దినాలు కల్పిస్తామన్నారు. ఏప్రిల్ మొదటి నుండి ప్రభుత్వం 300 రూపాయలకు కూలి రేటు పెంచిందన్నారు. కొలతల ప్రకారం 300 రూపాయలు పడే విధంగా ఉపాధి కూలీలు పనులు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు నాలుగు గంటల పాటు పనులు చేయాలన్నారు. పని ప్రదేశంలో టెంటు మంచినీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు వసతులు కల్పించామన్నారు.

## నెక్కొండలో సులబ్ సేవలు

**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండల కేంద్రం దిన దిన ప్రవర్తమానంగా విస్తరిస్తూ త్వరలో మున్సిపాలిటీగా అవతరించనున్న నెక్కొండలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రజల అవసరాలను గుర్తించి మేజర్ గ్రామ పంచాయతీ నెక్కొండ సౌజన్యంతో సులభ కాంప్లెక్స్ నిర్మించారు. సేవలు కూడా ప్రారంభమయ్యాయి. స్నానపు గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, డబ్బులు చెల్లించి ప్రజలు వినియోగించుకునే విధంగా దేవంలో చాలా నగరాలలో సులబ్ కాంప్లెక్స్ సేవలను ప్రజలు వినియోగించుకుంటున్నారు. ఈ నిర్మాణాన్ని నెక్కొండ మండల కేంద్రంలో కూడా ప్రారంభించడంతో ప్రజలు ముఖ్యంగా మహిళలు సులభ కాంప్లెక్స్ సేవలను వినియోగించుకుంటున్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన సిఐ

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించే అగ్నిమాపక శాఖ వారోత్సవాలను శనివారం అగ్నిమాపక కేంద్రాధికారి ఎండి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిఐ రంజిత్‌కుమార్ హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ముంబైలోని విక్టోరియా రాక్ యార్డ్ నౌకలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది కర్తవ్య విధి నిర్వహణలో అమరులైన కారణంగా వారి స్మారకార్థంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు ఈ అగ్నిమాపక వారోత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు. దానిలో భాగంగానే శనివారం ములుగు అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. అంతేకాకుండా ఈ వారోత్సవాల్లో ఏప్రిల్ 14 నుండి 20 వరకు రోజు రోజు వారిగా స్కూళ్లు, కాలేజీలు, గ్యాస్ గోదాంలు, రైస్ మిల్లులు, పత్తి మిల్లులు, సినిమా టాకీసులు, పెట్రోల్ పంపులు, సూపర్ మార్కెట్, బస్టాండ్ ప్రాంగణంలో ఆసుపత్రులు, జన సాంద్రత ఎక్కువ ఉన్న ప్రదేశాలకు వెళ్ళి అగ్ని ప్రమాదం జరగకుండా, అగ్ని ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన నివారణ చర్యలు ఏ విధంగా



ఉంటాయో అగ్నిమాపక సిబ్బంది వారి యొక్క విన్యాసాలను మాక్ డ్రిల్స్ ద్వారా చేస్తూ వారోత్సవాలను కొనసాగిస్తారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది టి నగేష్, మధుసూదన్, భార్గవ్ పాల్గొన్నారు.

## దిగజారుడు రాజకీయాలు మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టాలి



**ప్రజాపక్షం/నల్లబెల్లి :** కాంగ్రేస్ పార్టీ నాయకులు దిగజారుడు రాజకీయాలు మానుకోని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని వరంగల్ జిల్లా నల్లబెల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అన్నారు . శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి నియోజక వర్గానికి రోడ్ల కోసం తీసుకు వచ్చిన నిధులను ఉపయోగించాలని అంటే కాంగ్రేస్ పార్టీ నాయకులకు భయామెందుకు అని ప్రశ్నించారు . టెండర్లు పూర్తైన పనులు పెండింగ్‌లో ఉన్న పనులను చేయకుండా ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి అడ్డుకుంటున్నారని అరోపించారు . అసంపూర్తిగా ఉన్న రోడ్లలో నుండి ప్రజలు ప్రయాణించలంటే ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పనులు పూర్తి చేయ్యాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ ,ఊడుగుల ప్రవీణ్‌గౌడ్ ,నల్లబెల్లి ఎంపిటిసి జన్ను జయరావు ,గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీనివాస్ ,గుమ్మడి వేణు ,గందె శ్రీనివాస్‌గుప్త ,సట్ల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన గండ్రకోట సుధీర్

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి రోడ్డు ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గండ్రకోట సుధీర్ ముఖ్య అతిధిగా హాజరై శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలివేంద్రాల ఏర్పాటులో వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చుతాయన్నారు. నర్సాపురం, పత్తిపెల్లి, పాలసవపల్లి, మదనపల్లి, కేశవాపూర్, పాపయ్యపల్లి, కొన్ని వందల గ్రామాలు ప్రభుత్వ ఆసుపత్రికి నిరుపేదలు నిరంతరం రాకపోకలు కొనసాగుతాయి, కనుక జిల్లా కేంద్రంగా ప్రజలు వివిధ పనుల నిమిత్తం వస్తూ పోతూ ఉంటారు, కావున పేదలకు వాటర్ సౌకర్యం ఇబ్బంది కల్గవద్దని, స్వచ్చందంగా పలు చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిని పరామర్శించిన జెడ్‌పి చైర్‌పర్సన్

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** తాడ్వాయి మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కోట సురేష్ కిడ్నీ సమస్యతో బాధపడుతూ హన్మకొండలోని శ్రీనివాస్ కిడ్నీ ఆసుపత్రిలో సర్జరీ చేయించుకోగా విషయం తెలుసుకున్న ములుగు జడ్పి చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి శనివారం పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఆమె వెంట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు) :** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర అటవీశాఖ, జిల్లా డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య అన్నారు. శనివారం భద్రాలచం నియోజకవర్గంలోని వాజేడు, వెంకటాపురం మండలాల పార్లమెంట్ ఎన్నికల సన్నాహాక సమావేశంలో ముఖ్య అతిధులుగా మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, రాష్ట్ర అటవీశాఖ చైర్మన్ పొదెం వీరయ్యలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బలరాం నాయక్ ఎంపిగా, కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి రోడ్డు సౌకర్యం, ఆసుపత్రిల నిర్మాణం, కొత్తగా గ్యాస్ కానెక్షన్లు వెనుకబడిన ఈ ఏజెన్సీ ప్రాంతానికి అభివృద్ధి పథంలో నడిపించిన బలరాం నాయక్‌ని మరల ఒక్కసారి అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని వీరయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీ నారాయణ, పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ దుర్గ ప్రసాద్, సీనియర్ నాయకులు చింతిరియాల రవి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, మోహన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జనార్ధన్, హుస్సేన్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని లంబాడా న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు దేవా నాయక్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పగలనక, రాత్రనక రెక్కలు ముక్కలు చేసుకొని పని చేస్తున్న రెండు పూటలా తిండి దొరకని రోజులను పాలకులు సృష్టించారన్నారు. దళిత బహుజన ప్రజలు శ్రమ జీవులుగానే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పని చేస్తున్నారని, అరణ్య రోదనగా వారి బతుకులు తెల్లారుతున్నాయన్నారు. తాత నుండి తండ్రి వరకు వంశ పారంపర్యంగా 77 సంవత్సరాలు పాలన సాగించారన్నారు. ప్రజల బతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. అవినీతి పాలన యధేచ్చగా సాగింది. ఇప్పుడు మనువడికి అధికారం కావాలని లేదంటే యువరాజు దేశాన్ని తగులబెడతారట ఇంకా ఎన్నాళ్లు మనం ఆకలి చావులు చూడాలి, ఇంకా ఎంత కాలం ఆ వంశానికి ఓటు వేసి గెలిపించాలని దేవానాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ఓటు వేయాలని ఈ దేశం రాహుల్ ఖాన్ తాత జాగీరు కాదని, ఆ పార్టీ నాయకులను ఓడించాలని ప్రజలను కోరారు.

## కమీషన్ల కోసమే కాంట్రాక్టులు తీసుకొచ్చిన మాజీ ఎంఎల్ఏ

**ప్రజాపక్షం/నల్లబెల్లి :** కమీషన్ల కోసమే కాంట్రాక్టులు తీసుకువచ్చి ప్రజల ముందు అర్బాటాలు చేసి ఓటమిపాలు కావడంతో అధికార పార్టీ అభివృద్ధి పనులు అడ్డుకుంటుందని బురద చల్లాడం మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డికి తగదని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అన్నారు . శనివారం మండల కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని అరోపనలలో వాస్తవం లేదన్నారు . మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలిచినంక నియోజక వర్గన్ని పట్టించుకోకుండా ఎన్నికల ముందు హడావుడిగా జీవోలు తీసుకోచ్చి తన పార్టీ



నాయకులకు కాంట్రాక్టు పనులను ఇప్పించుకోని వారి వద్ద నుండి ఐదు శాతం కమీషన్ తీసుకోని పనులను ప్రారంభించారని తెలిపారు . ఎన్నికల్లో ఓటమి పాలు కావడంతో మతి బ్రమించి మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి చిల్లర రాజీకీయాలు చేస్తున్నారని కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి విమర్శించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ మండల వర్కింగ్ కమిటి అధ్యక్షులు వైనాల అశోక్ ,కాంగ్రేస్ పార్టీ నాయకులు చార్ల శివారెడ్డి ,ఎరుకల రవీంధర్ ,చరణ్‌సింగ్,బౌసింగ్, సురేష్, శేఖర్ పాల్గోన్నారు.

## ఘనంగా కంఠమహేశ్వరం స్వామి బోనాలు



**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీకంఠమహేశ్వర స్వామి భోనాలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో డప్పుచప్పుళ్ల నడుమ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. కంఠమహేశ్వరస్వామి ఆలయంలో మోకుదెబ్బన్న నాయకులు, లక్నెపల్లి గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ జనహక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా కమిటి ఆధ్వర్యంలో లక్నెపల్లి గౌడ సంఘం నూతన కమిటిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకటేశ్వర్లు, సంఘం ఉపాధ్యక్షుడు మర్ధ సదయ్య, కార్యదర్శి గోడిశాల సురేష్, మోకు దెబ్బ రాష్ట్ర నాయకులు మచ్చి రాజు, మద్దెల సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు జులూరి హరిప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, గోడిశాల క్రాంతి, మడ్డి రమేష్, కక్కెర్ల సమ్మయ్య, కత్తి విక్రమ్, కత్తి వేణు, మర్ధ లక్ష్మీనర్సు, మునిగాల రాజేందర్, సంతోష్, కృష్ణ, రవీందర్, రమేష్, మాజీ సర్పంచ్ రాంబాబు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి



నర్సంపేట ఎసిపి కిరణ్ కుమార్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని నర్సంపేట ఏసిపి కిరణ్‌కుమార్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని శ్రీ అభ్యాస్ హైస్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలకు నర్సంపేట ఏసిపి కిరణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజల్వన చేసి ప్రారంభించారు. తొలుత ఏసిపి కిరణ్‌కుమార్‌ను శాలువా, పూలబొకెతో పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఒక్కటే నేర్పడం వల్ల పరిపూర్ణమైన విజ్ఞానాన్ని పొందలేరని, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విజ్ఞాన సంగ్రహణ పరిధి పెరుగుతుందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి పదును పెట్టినట్లయితే అద్భుతాలను సృష్టించే సృష్టికర్తలవుతారన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మ్యాథ్స్ సైన్స్‌డే సందర్భంగా పిల్లల చేతులలో రూపుదిద్దుకున్న ఎగ్జిబిట్లు, స్టాల్స్‌ను ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నరిహరి స్వాతి రాజేందర్, ప్రిన్సిపాల్ కుమార్, ఏఓ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట కథలు... అద్భుతమైన కల్పనా చాతుర్యం కలిగిన పుస్తకం..

### రచయిత అనిల్ కుమార్‌రెడ్డిని అభినందించిన కాసుల



**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట కథలు.. అద్భుతమైన కల్పనా చాతుర్యం కలిగిన పుస్తకంమని లీడ్ లైబ్రరీ వ్యవస్థాపకులు, ప్రముఖ కవి కాసుల రవి కుమార్ అన్నారు. విద్యుత్‌శాఖలో ఏఈగా విదులు నిర్వహిస్తున్న మొగిళి అనిల్‌కుమార్‌రెడ్డి రాశారని, ఈసందర్భంగా ఆయనను కాసుల రవి కుమార్ అభినందించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట కథలు... పుస్తకం మొదటి భాగంలో పది కథలు, రెండో భాగంలో రచయిత జ్ఞాపకాలు కథలుగా ఉన్నాయన్నారు. మొదటి భాగంలో కథల కేంద్రం నర్సంపేట అయినా అవి కల్పనతో కూడినవి అని, జ్ఞాపకాలు లో మాత్రం తను పుట్టిపెరిగిన నర్సంపేటతో తనకున్న అనుబంధాన్ని గురించి అనేక కోణాల్లో రాశారని కొనియాడారు. ఈసంపుటిలో చెప్పబడిన కథలన్నింటిలోను మంచి సస్పెన్స్ ఉందని, ఈ కథల్లో రచయిత తీసుకున్న వస్తువు, ఆ వస్తువును కథగా మలచిన విధానం చాలా బాగుందన్నారు. నర్సంపేట ప్రజలందరు గర్వించదగ్గ పుస్తకమని, రచయిత అనిల్‌రెడ్డి కలం నుండి భవిష్యత్తులో మరెన్నో పుస్తకాలు రావాలని ఆయన ఆకాంక్షించారు.

## గ్రామాల్లో అస్తవ్యస్తంగా వీధిలైట్లు వ్యవస్థ



**ప్రజాపక్షం/నెక్కొండ :** గత ప్రభుత్వం గుత్తేదారులకు గ్రామాల్లోని వీధిలైట్ల మెయింటెనెన్స్ బాద్యత అప్పజెప్పారు. అందులో భాగంగా నెక్కొండ మండలంలోని 39 గ్రామ పంచాయతీలలోని వీధి లైట్ల బాధ్యత ఈఈసియేల్ సంస్థకు ప్రభుత్వం అప్పజెప్పడంతో గత కొన్ని నెలలుగా గ్రామాల్లో వీధిలైట్ల వెలుగక రిపేర్ అయిన చోట రిపేర్ చేయక మండల కేంద్రంతో పాటు మొత్తం 39 గ్రామాలలో వీధిలైట్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయ్యింది. ప్రభుత్వం మాకు బిల్లుల్లో చెల్లించలేదని చేతులెత్తేసిన గుత్తేదారుకు ప్రభుత్వం బిల్లులు చెల్లించిన యెడల ఇన్ని రోజులు ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులకు గుత్తేదారు ఏం సమాధానం చెబుతారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం సత్వరం చర్యలు తీసుకొని యెడల వేసవిలో వీధిలైట్లు ఎలాగక చీకటిలో ఆరుబయట ప్రజలు పడుకుంటే దొంగల భయం ఎక్కువ అవుతుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

**ప్రజాపక్షం/పర్వతగిరి :** వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. శనివారం పర్వతగిరి మండల కేంద్రంలో దళిత కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరంగల్ పార్లమెంటు టికెట్ అధిష్టానం ఎవరికి ఇచ్చినా మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గెలువలేక పార్టీని బదనాం చేయడానికి లేనిపోని కుల రాజకీయాలు చేస్తున్న వాళ్ల ఉనికి కాపాడుకోడానికి చెప్పుకుంటున్నారు తప్పా వాల్లు చెప్పేటువంటి దళితుల ఓట్లు అన్నీ కాంగ్రెస్‌కే పడతాయన్నారు. దళితులందరూ కృష్ణ మాదిగ చెప్పినటువంటి మాటకు ఎవరూ కట్టుబడి ఉండరన్నారు. ఎందుకంటే గతంలో వర్ధన్నపేట నుంచి కృష్ణమాదిగ పోటీ చేసినపుడు దళితుల ఓట్లు ఆయన ఎన్ని పడ్డాయి ముందు గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రస్తుతం వరంగల్ ఎంపీ టికెట్ కడియం కావ్యకు ఇచ్చినందున మేము పర్వతగిరి మండల దళిత కాంగ్రెస్ నాయకులందరూ మా దళిత గ్రామాల్లో దళిత వాడల్లో తిరుగుతూ కష్టపడి కావ్యకే ఓటు వేయాలని చెబుతూ కష్టపడి పనిచేస్తామన్నారు. బీఆర్ఎస్ నుంచి బీజేపీకి వలస పోయిన ఆరూరి రమేశ్‌కు ఇక్కడున్న దళితుల పవర్ ఏంటి దళితుల బ్యాంకు ఏందో రమేశ్‌కు పూర్తిగా తెలుసు బీజేపీకి ఏనాడు దళితుల ఓట్లు వేయని ఆరూరి రమేశ్ మర్చిపోకూడదన్నారు. రాబోయే ఎన్నికల్లో కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నా



యక్, పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దొబ్బెట నర్సయ్య, మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, సీనియర్ నాయకులు మాసాని యాకూబ్, తాళ్ల రమేశ్, జిల్లా కనకయ్య, దండెపల్లి సైదులు, బొట్ల కనకరాజు, దామెర సదయ్య, బొట్ల కుమారస్వామి, కందికట్ల స్కైలాబ్ బాబు, మాంకాల శ్రీను పాల్గొన్నారు.

## నర్ర అశోక్ మృతి కార్మికోద్యమానికి తీరని లోటు



**ప్రజాపక్షం/ వరంగల్ :** కార్మిక నాయకుడు కామ్రేడ్ నర్ర అశోక్ అకాల మృతి కార్మిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. వరంగల్ తూర్పుకోటలో ఏఐసిటియూ నగర నాయకుడు నర్ర అశోక్ తెల్లవారుజామున అనారోగ్యంతో మృతిచెందాడు. ఈసందర్భంగా ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంసిపిఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ పట్టణంలో కార్మికులకు పేదలకు ఎలాంటి సమస్యలు వచ్చిన నేనున్నానంటు అండగా నిలిచిపోరాటం చేసిన వ్యక్తి అశోక్ అన్నారు. అశోక్ మరణం కుటుంబానికి, కార్మికలోకానికి తీరనిలోటన్నారు. ఈకార్యక్రమంలో నర్ర ప్రతాప్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గోనె కుమారస్వామి, మంద రవి, నగర కార్యదర్శి సుంచ జగదీశ్వర్, రాష్ట్ర కమిటి సభ్యుడు కుసుంబ బాబూరావు, వంగల రాగసుధ, కనకం సంధ్య, జిల్లా నాయకులు సింగతి మల్లికార్జున్, ఐతం నగేష్, కందికొండ కుమారస్వామి, రాయినేని ఐల్లయ్య, జటబోయిన నర్సయ్య, రాజేందర్, అశోక్ పాల్గొన్నారు.

## అగ్ని భద్రతను నిర్ధారించండి దేశాభివృద్ధికి సహకరించండి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** అగ్ని భద్రతను నిర్ధారించి దేశాభివృద్ధికి సహకరించాలని జిల్లా అగ్నిమాపక సహాయ అధికారి సురేష్ కుమార్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా శనివారం గజ్వేల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14వ తేదీ నుండి 20 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. అగ్ని ప్రమాదాలపై అవగాహన, మరియు నివారణ చర్యలు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా గుర్తించాలని తెలిపారు. అవగాహన లోపం, నిర్లక్ష్యంతోనే అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు చెప్పారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉండగా, అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలపై ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. అలాగే అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 నెంబర్ కు సమాచారం అందించాలని, ప్రజల ఆస్తుల పరిరక్షణ లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అగ్ని ప్రమాదాల నివారణ, తీసుకోవాల్సిన చర్యల గురించి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.

## గజ్వేల్ నుండి భద్రాచల క్షేత్రానికి గోటి తలంబ్రాలు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** శ్రీరామనవమి రోజున భద్రాచలంలో కన్నుల పండుగగ జరిగే శ్రీ సీతారాముల కల్యాణానికి గజ్వేల్ నుండి శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజు గోటి తలంబ్రాలను వేలాది మంది భక్తులచే పూర్తి చేయించి శనివారం అద్దాల మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భద్రాచల దేవస్థానానికి బయల్దేరారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ 150 కిలోల గోటి తలంబ్రాలకు శ్రీకారం చుట్టి ప్రతి భక్తునిలో రామభక్తిని మేల్కొలిపి గోటి తలంబ్రాల దీక్షలో పాలు పంచుకునేలా చేసినట్లు చెప్పారు. సోమవారం భద్రాచల దేవస్థాన అధికారులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

## మతతత్వ శక్తుల నుండి దేశాన్ని కాపాడడం కాంగ్రెస్‌కే సాధ్యం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** మతతత్వ శక్తుల నుండి దేశాన్ని కాపాడి ఆర్థిక ప్రగతిలోకి తీసుకుపోవడం కాంగ్రెస్‌కే సాధ్యం. అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిహెచ్ రాజమౌళి అన్నారు. శనివారం ఆయన జనగామలో మాట్లాడుతూ తాను గత 30 ఏండ్లుగా జనగామ ప్రాతంలో వైద్య సేవలు అందిస్తూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆయన చూపిన మార్గాన్ని ఆచరిస్తూ సామాజిక సేవలో కొనుసాగుతున్నానన్నారు. దేశంలో మతం పేరుతో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ, లౌకిక తత్వానికి తూట్లు పొడుతూ రాజ్యాంగ హక్కుల్ని హరిస్తున్న నేపథ్యంలో వీటిని కాపాడడం కాంగ్రెస్‌కే సాధ్యమని ఆ పార్టీలో చేరడం జరిగిందన్నారు. తన వంతు సామాజిక సేవ చేయాలనే యోచనతో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, చామల కిరన్‌కుమార్‌రెడ్డి, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నాయకత్వాలను బలపరుస్తున్నానన్నారు. తన చేరికను ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యావంతులు, అంబేద్కర్ వాదులు, వివిధ దళిత, గిరిజన సంఘాల నాయకులు స్వాగతిస్తూ బలపర్చారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల కిరన్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని సైతం మార్చే ప్రమాదం ఉందన్నారు. అందుకే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంపై విచారణ జరగాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మెదక్ జిల్లా నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో భారీ అవినీతి జరిగిందని రైతులు ఆరోపిస్తున్నారు. 2014 సంవత్సరంలో రైతు రుణమాఫీ విషయంలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారు. 56 మంది రైతులు తమకు అనుకూలంగా ఓటు వేయలేదని కక్షతో కొందరు నాయకులు రుణమాఫీ జరగకుండా వివక్షత చూపారని ఆవేదన చెందారు. రుణమాఫీ విషయంలో ఉన్నంత స్థాయి అధికారులతో విచారణ జరిపించి అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## నారాయణపూర్‌లో ఘనంగా స్వయం పాలన దినోత్సవం



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** నారాయణపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవంతో పాటు ఎనిమిదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా డి ఐశ్వర్య, మండల విద్యాశాఖాధికారిగా ఎస్ క్రాంతికుమార్, జిల్లా విద్యాశాఖాధికారిగా ఎన్ వరుణ్‌లు వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా లక్ష్మణ్, రాఘవ, అభిరామ్, నిక్షిత, నక్షత్ర, దినేష్, శ్రీకాంత్, మమత, తేజస్విని, ఉత్తమాచారి, శ్రీవిద్య, క్రిష్‌లు తరగతులు నిర్వహించారు. అనంతరం జరిగిన వీడ్కోలు సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి ఓదెలు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యున్నత స్థానం గురువుదని, అటువంటి గురువుగా వ్యవహరించడం గొప్ప వరమని తెలిపారు. భావి భారత నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమైందని, విద్యార్థులందరూ మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థి దశలోనే నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరచుకొని, ప్రణాళికబద్ధంగా విద్యనభ్యసించాలని కోరారు. సాధారణ విద్యతో పాటు రాజ్యాంగ విలువలను పాటిస్తూ, దేశభక్తి, భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించి నడుచుకోవాలన్నారు. ప్రపంచ యువతకు ఆదర్శమైన స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులందరూ కెరటం వలె తను ఎంచుకొన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషి చేయాలన్నారు. నేటి సమాజంలో సామాజిక విలువలు వేగంగా క్షీణిస్తున్నాయని, వాటిని తిరిగి పునరుద్ధరించే బాధ్యత నేటి విద్యార్థులదేనని, అందుకు ప్రతి ఒక్క విద్యార్థి కంకణ బద్దులు కావాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు కమలాకర్, వెంకటేష్, వనిత, వెంకటేశ్వర్లు, కృష్ణం రాజు, శ్రీధర్‌రెడ్డి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## చాయ్ పే చర్చ జరిపిన సోషల్ మీడియా టీం



**ప్రజాపక్షం/జహీరాబాద్ :** బిజెపి సోషల్ మీడియా టీం సోషల్ మీడియా నాయకులు, పట్టణ పార్టీ నాయకులు పార్టీ బలోపేతానికి సంబంధించిన విషయాలను కూలంకషంగా చర్చిస్తూ ఛాయి పే చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు 2024 పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గ పరిధి నుంచి బీజేపీ పార్టీకి అత్యధిక మెజారిటీ ఇచ్చే సంకల్పంతో అందరూ ఏకతాటిపై నిలిచి పని చెయ్యాలని సమావేశంలో నిర్ణయించారు. రాబోయే 15 రోజుల్లో ప్రచారానికి కీలకంగా ఉన్నందున పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజా క్షేత్రంలో ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అడుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి అల్లాడి బక్కయ్య గుప్త, బీజేపీ మాజీ జనరల్ సెక్రటరీ రాఘవేంద్ర నాయక్, సంగరెడ్డి జిల్లా బీజేపీ సోషల్ మీడియా కో కన్వీనర్ పి హరీష్ పాటిల్, బీజేపీ అసెంబ్లీ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ పురుషోత్తం, అసెంబ్లీ బిజెపి సోషల్ మీడియా కో కన్వీనర్లు సతీష్, జగన్, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ బీజేపీ సంతోష్, సచిన్, నవీన్, కార్తీక్, రమేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జెడ్‌పిటిసి సమక్షంలో పలువురు బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి చేరిక



**ప్రజాపక్షం/జహీరాబాద్ :** సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిధి మొగుడంపల్లి మండలంలో శనివారం నాడు మండల జడ్పిటిసి పట్లోళ్ల విజయ్ మోహన్ రెడ్డి సమక్షంలో పడియాలు తండా విలేజ్ ప్రెసిడెంట్, మాజీ వార్డ్ మెంబర్ మధు చౌహన్, లేతామామిడి తాండ మెంబర్లు లాలు రాథోడ్, మోహన్ రాథోడ్, రాజు రాథోడ్ లు జడ్పిటిసి విజయ్ మోహన్ రెడ్డి సమక్షంలో కాషాయ ఖండువ కప్పుకొని బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మండల జడ్పిటిసి విజయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బిబి పాటిల్ విజయం కోసం బీఆర్ఎస్, ఇతర పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు వందల సంఖ్యలో బీజేపీలో చేరుతున్నారని, రాబోయే రోజుల్లో మొగుడం పల్లి మండలం నుంచి పెద్దఎత్తున బిజేపీ పార్టీలో చేరికలు ఉంటాయని, నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున అధిక్యాం కోసం ముందుకు వెళ్తున్నామని, బిజెపి పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి మండల బిజెపి ఇన్చార్జ్ శ్రీనివాస్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, మాజీ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి జగన్నాథ్, వీరారెడ్డి, సంతోష్, నరేందర్, మహేష్, అజయ్ రాథోడ్, రవీందర్ రాథోడ్, ప్రకాష్, అరవింద చౌహన్, నారాయణ రాథోడ్, రాజు, నాందేవ్, రాథోడ్ రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరూరి సమక్షంలో బిజెపిలో చేరికలు

**ప్రజాపక్షం/పర్వతగిరి :** పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా బీజేపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. శనివారం మండలంలోని కొంకపాక గ్రామంలో భారీ ఎత్తున వరంగల్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆరూరి రమేశ్ వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశం పురోగమిస్తుందని భావించిన ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారన్నారు. దేశాభివృద్ధిలో ప్రధాన మోడీ నాయత్వాన్ని బలపరుస్తూ ఉత్సాహంగా పార్టీలో చేరుతున్న ప్రతీ ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. బీజేపీలో చేరిన వారిలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రాయబారపు వివేక్, వార్డుసభ్యులు రాయబారపు రమాదేవి, నల్ల రమేశ్, నల్ల దేవేందర్, ఆగబోయిన దేవేందర్‌గౌడ్, ముద్రబోయిన దుర్గయ్య, నాగరాజు, సరస్వతి, రమ, రజిత, స్వరూప, యశోద ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు జాటోతు శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీధర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ యాకాంతంగౌడ్, నాయకులు కొయ్యడ రాజు, రంగు కుమార్, చీమల బిక్షపతి, శ్రీనగర్ మాజీ ఉపసర్పంచ్ విజయ్, యువ నాయకులు



బొట్ల మధు, దబ్బెట యాలాద్రి, మాజీ ఎంపీటీసీ చింత నెక్కొండ, బూత్ కన్వీనర్లు రఘువరణ్, అశోక్, శక్తి కేంద్ర ఇన్‌ఛార్జి మోహన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎంఎల్ఎ

**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలం మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భీమా రెడ్డి నూతన గృహప్రవేశం వేడుకలో శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నర్సయ్య, తొర్రురు మండల అధ్యక్షులు సంతోష్, బాబు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖి చేసిన తహసీల్దార్

**ప్రజాపక్షం/జఫర్గడ్ :** మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాసిల్దార్ ఆంజనేయులు అకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా శనివారం జఫర్ గఢ్ మండలంలోని ఓబులపూర్,తమ్మడపల్లి సూరారం, తీగారం, గ్రామాలలోని ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాల్లోని ధాన్యం కొనుగోలు నిలువ, చేయు పలు రికార్డులను పరిశీలించి కాంట్రావేషన్ ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు తప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది పలు గ్రామాల్లోని రైతులు, పాక్స తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/జఫర్గడ్ :** జఫర్గడ్ మండలంలోని తిమ్మం పేట గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి నుకల యాకయ్య బుజ్జించడం జరిగిందని ఎస్ఐ రవి యాదవ్ తెలిపారు. వివరాల ప్రకారం తిమ్మంపేట గ్రామంలో గల తన ఇంటి వద్ద తన సొంత పనులు చేసుకుంటన్న క్రమంలో అనుకోకుండా ఇంట్లో వైరు చేతికి తగిలి మృతి చెందడం జరిగిందని అన్నారు. ఆతని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్టు తెలిపారు. పరామర్శించిన నాయకులు తిమ్మంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల మల్లేష్ తండ్రి మృతి చెందడంతో జఫర్గడ్ జెడ్‌పిటిసి బేబీ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య మృతి దేహానికి పూలమాలేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని బస్టాండ్ చౌరస్తా వద్ద ఓటు హక్కుపై సాంస్కృతిక సారథి కళాకారుల జిల్లా టీమ్ లీడర్ సిద్దు ఆధ్వర్యంలో కళాకారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో కళాకారులు, రామరావు, ఎల్లం, కృష్ణ, లక్ష్మి, మాధవి చదాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్లాసిక్ దాబాను ప్రారంభించిన మాజీ ఎంఎల్ఎలు

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన క్లాసిక్ ఫ్యామిలీ దాబా ప్రారంభోత్సవానికి శనివారం ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంత్ రావు, తూంకుంట నర్సారెడ్డి, మదన్ రెడ్డిలు హాజరై దాబాను ప్రారంభించారు. అనంతరం దాబా యాజమాన్యులు వారికి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దాబా యాజమాన్యులు మోహన్, తాజ్, ప్రదీప్, నవాబ్, హనుమంత్ రెడ్డి అక్బర్ లు మాట్లాడుతూ కళ్ళకల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యతతో కూడిన ఆహారాలు తక్కువ ధరలలో అందించడమే లక్ష్యంగా క్లాసిక్ ధాబాను ప్రారంభించామన్నారు. దాబాలో అన్ని రకాల వెజ్, నాన్ వెజ్ రుచికరమైన ఎన్నో వంటకాలతో పాటు ఇండియన్ చైనీస్, తందూరి రోటీలు కూడా



అందుబాటులో ఉన్నాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా క్లాసిక్ దాబాకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు కళ్ళకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్, ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దూరి నాగరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఎర్ర వెంకటేష్, నాయకులు కనిగిరి రవికుమార్, కుమ్మరి నాగరాజు,యువకులు పాల్గొన్నారు.

## బిజెపిలో భారీగా చేరికలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని సంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, జిల్లా నాయకులు బ్రహ్మం, కాల రాములు, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి లు అన్నారు. మండల పరిధిలో అప్పాజీపల్లి, చిల్వర్, గాండ్ల బాయ్ తాండకు చెందిన సుమారు 50మంది వివిధ పార్టీ కార్యకర్తలు, యువకులు శనివారం బిజెపిలో చేరారు. గాండ్ల భాయ్ తాండ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి కాషాయ కండువా కప్పి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల



ప్రజలు విశ్వాసంగా ఉన్నారన్నారు. మూడోసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, ప్రతిపక్షాలు ఎన్ని కుతంత్రాలు చేసినా బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జహీరాబాద్ బిజెపి అభ్యర్థి బిబి పాటిల్‌ను అధిక మెజార్టీతో గెలిపించి మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల ప్రధాన కార్యదర్శి సాయిలు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై పోరాడిన అమరుడు జార్జిరెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు :** విద్యారంగ సమస్యలపై పోరాడిన అమరుడు జార్జిరెడ్డి అని పిడిఎస్‌యు మహబాదు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సంతోష్ అన్నారు. శనివారం జార్జిరెడ్డి 52వ వర్థంతి సందర్భంగా తొర్రూరులో వర్థంతి సభలో ఆయన ముఖ్య అథిధిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటీష్ వలస కాలం నుండి అమలు అవుతున్న విద్యా విధానాన్ని సమూలంగా మార్చి శాస్త్రీయ విద్యా సాధనకై పోరాడిన యోధుడు జార్జిరెడ్డి అని, వలస వాద విద్యా విధానానికి వ్యతిరేకంగా సాగిన విద్యార్థి విప్లవోద్యమ బాటలో నడిచిన ఉస్మానియా అరుణతార మన జార్జిరెడ్డి అని, ఉస్మానియా విశ్వ విద్యాలయంలో న్యూక్లియర్ ఫిజిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించి జార్జిరెడ్డి 1972లో హిందూ మతోన్మాదులైన ఎబివిపి, ఆర్ఎస్ఎస చేతిలో మరణించారని, ఆయనను భౌతికంగా నిర్మూలిస్తే విద్యార్థి ఉద్యమం ఆదిలోనే తుంచివేయవచ్చునని కలలు గన్న మతోన్మాద శక్తులకు దీటుగా పేద బడుగు బలహీన వర్గాల, దళిత గిరిజన విద్యార్థుల హక్కుల కోసం మహోన్నతమైన ఉద్యమాన్ని సాగించారన్నారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు లక్ష్మ ణ్, రాము, కుమార్, దేవేందర్, శేఖర్, లక్ష్మ ణ్, మహేందర్, సిద్దూ, బాలు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ప్రతి ఒక్కరు అండగా నిలువాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** పేదలకు ప్రతి ఒక్కరు అండగా నిలువాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన గార క్రిష్ణ, బొమ్మగాని సమ్మక్కలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆకుటుంబాలకు 1.50 క్వింటాళ్ళ బియ్యాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా పెదగాని సోమయ్య మాట్లాడుతూ పేదలకు ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా సహాయం అందించాలని, మన చుట్టూ ఉన్న సమాజం అభివృద్ధి చెందితేనే మనం అభివృద్ధి సాధించినట్లు అవుతుందన్నారు. అంతే కాకుండా సేవా కార్యక్రమాలతో ఎంతో సంతృప్తి కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు బొమ్మనబోయిన వెంకన్న, శ్రీనివాస్, యాకయ్య, నర్సయ్య, మల్లయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవాలయంలో ఘనంగా కుంకుమార్చన

**ప్రజాపక్షం/వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని ముదిరాజుల కాలనీ సమీపంలో ముదిరాజులకుల ఆరాధ్యదైవమైన పెద్దమ్మతల్లి దేవాలయాన్ని నూతనంగానిర్మించిన పెద్దమ్మతల్లిదేవాలయంలో పెద్దమ్మతల్లి విగ్రహప్రతిష్టాపన మూడురోజుల కార్యక్రమంలో బాగంగా రెండవరోజు దేవాలయంలో మహిళలు,యువతులు భక్తిశ్రద్దలతో నూతన వస్త్రాలు ధరించి అమ్మవారి విగ్రహానికి నీల్లు పోశారు వేదపండితులైన మత్తగజం సద్దేశ్వరసిద్దాంతి,తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమశాస్త్రి మునగలేటి వంశీశర్మ,శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయ అర్చకులు,ప్రముఖవాస్తుజ్యోతిష్య నిపుణులు వినయ్‌శర్మ తదితరుల బ్రుందం ఆద్వర్యంలో దిశాహోమాలు,కుంకుమార్చన,వాస్తుపూజా,వాస్తుపరిహరణ హోమాలు నిర్వహించారు మహిళామతల్లులు తమపసుపుకుంకుమలు పదికాలాలు పదిలంగా నిలువాలని అమ్మవారికి కుంకుమార్చణలతో మొక్కులు సమర్పించుకున్నారు,ఈపూజాకార్యక్రమంలో పోతరాజు విగ్రహప్రతిష్టాపన నిర్వహించారు కార్యక్రమంలో పెద్దమతల్లి దేవాలయధర్మకర్తలు,ముదిరాజు కుల సంఘస్తులు,యువతీయువకులు,మహిళలు భక్తిశ్రద్దలతో పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆర్‌డిఓ



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మండలంలోని పోచన్నపేట, బచ్చన్నపేట, కొడవటూరు, కేసిరెడ్డిపల్లి గ్రామాలలో పీఏసీఎస్, ఐకేపీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ ఆర్డీవో డి కొమురయ్య శనివారం పరిశీలించారు.కొనుగోలు కేంద్రాలలో ఏర్పాట్లు ఎలా ఉన్నాయి, రైతుల ధాన్యానికి సరిపడే గోనె సంచులు, టార్పాలిన్లు సరిపడా ఉన్నాయా లేవా అని ఆయా కేంద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా చేయాలని సూచించారు. మిల్లర్ల నుంచి ట్రక్ షీట్ వచ్చిన వెంటనే ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా చేపట్టాలన్నారు.క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించే విధంగా అధికారులు చూడాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే క్షేత్రస్థాయిలో కొనుగోలు జరుగాలని పేర్కొన్నారు. వారి వెంట తహశిల్దార్ విశాలాక్షి, ఏపీఎం నాగేశ్వరరావు, పీఏసీఎస్ సీఈవో బాలస్వామి, ఏఈఓ హారిక, అజయ్, సీసీలు సత్యనారాయణ, తిరుమల, ఆర్ఐ మున్వర్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ మాజీ ఎంఎల్ఎ మదన్‌రెడ్డి వెంటే మేము

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** మాజీ ఎంఎల్ఎ మదన్ రెడ్డి బిఆర్ఎస్ కు రాజీనామా చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలోకాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ పద్మ కిష్టయ్య తెలిపారు. కౌడిపల్లి మండలం నుంచి మెజార్టీ సర్పంచ్లు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు పిఎసిఎస్ డైరెక్టర్లు చైర్మన్ వైస్ చైర్మన్ వార్డు మెంబర్లు ఉప సర్పంచ్లులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. మండలం నుంచి పదివేల మందిని తరలిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు నర్సాపూర్ తాలూకా 50 సంవత్సరాలు లలో జరిగిన అభివృద్ధి 10 సంవత్సరాలలో మదన్ రెడ్డి తోనే అభివృద్ధి జరిగిందనీ ఆయనకే సాధ్యమైందని నర్సాపూర్ తాలూకాలో నుంచి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నిలం మధు ముదిరాజ్ నీ 50 వేల మెజార్టీ ఇవ్వడం జరుగుతుందని నర్సాపూర్ తాలూకా నుంచి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మదన్ రెడ్డి వెంబడే వెళ్లడం జరుగుతుందని గత ప్రభుత్వంలో మండలంలోని ఏ ఒక్క గ్రామంలో కేసీఆర్ డబల్ బెడ్ రూమ్ ఇచ్చిన దాఖలలు లేవని రైతు రుణమాఫీ జరగలేదని పార్లమెంట్ ఎన్నికల అనంతరం టిఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవుతుందని మండలంలోని ప్రతి ఒక్క కార్యకర్త నీల మధు, గెలుపునకు కృషి చేయాలని రేవంత్ రెడ్డి ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.



